ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 22.04.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ రోజు విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలు ద్వితియ సంవత్సరంలో సుమారు 71.37 శాతం ఉత్తీర్ణత నమోదైంది.
2. జూన్ 14న గద్దర్ తెలంగాణ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.
3. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.
4. రాష్ట్రంలోఈ రోజు, రేపు పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

--------------------------

**ఇంటర్ ఫలితాలు**

రాష్ట్ర ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, వొకేషనల్ పరీక్షల ఫలితాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొద్దిసేపటి క్రితం హైదరాబాద్ లో విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9.97 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్షలు రాశారు. ద్వితీయ సంవత్సరంలో 71.37 శాతం ఉత్తీర్ణత నమోదవగా.. మొదటి ఏడాదిలో 66.89

శాతం  మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్షల ఫలితాలను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్ సైట్ tsbie.cgg.gov.in లో పొందుపరిచారని అధికారులు తెలిపారు. మే 22 నుంచి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.

**(డెస్క్)**

--------------------

**గద్దర్ అవార్డులు**

జూన్ 14న గద్దర్ తెలంగాణ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ రోజు పురస్కారాలపై నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని అన్నారు. తెలంగాణ సంస్కృతి, భావాజాలాన్ని గద్దర్ ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరు మీద పురస్కారాలు ప్రదానం చేయడం హర్షణీయమని చెప్పారు. పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని తెలిపారు.

---------- **బైట్ భట్టి విక్రమార్క** ------------

ఈ కార్యక్రమంలో  తెలంగాణ చలన చిత్ర అభివృద్ధి మండలి  ఛైర్మన్ దిల్ రాజు, పురస్కారాల జ్యూరీ కమిటీకి చైర్ సర్సన్ గా ఎంపికైన నటి జయసుధ తదితరులు పాల్గొన్నారు.

(డెస్క్)

--------------------

**భూ భారతి-మంత్రి జూపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని అబ్కారీ, శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో భూభారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారానికి గతంలో సరైన చట్టం లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. భూ భారతి చట్టంతో వాటికి సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణి పోర్టల్ లో తప్పుల సవరణకు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్న మంత్రి ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

**(పీటీసీ Mahabubnagar)**

---------------------------

**భూ భారతి- వనపర్తి జిల్లా**

రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలకు శాశ్వతపరిష్కారం చూపాలన్న నిబద్దతతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఈ రోజు వనపర్తి జిల్లా గోపాల్ పేట

మండల కేంద్రం,ఏదుల గ్రామాలలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహనా సదస్సుకు ముఖ్య అథిదిగా హాజరయ్యారు.

**(పీటీసీ, వనపర్తి)**

--------------------

**Startup కాంక్లేవ్:**

జీవ, రసాయన, భూ భౌతిక విజ్ఞాన రంగాల్లో అంకుర పరిశ్రమలను ప్రోత్సహించి పర్యావరణ వ్యవస్థను పటిష్టం చేసే ఉద్దేశ్యంతో రెండు రోజుల పాటు స్టార్టప్ కాంక్లేవ్ హైదరాబాద్ లో జరుగుతోంది. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి Dr. జితేంద్ర సింగ్ ఈ మధ్యాహ్నం లాంఛనంగా ఈ సదస్సును ప్రారంభించనున్నారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR) అధ్వర్యంలో, హైదరాబాద్ లోని CSIR ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT), CSIR-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (CCMB), CSIR-నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ (NGRI) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 70 నుంచి 80 స్ట్రాటప్ లు తమ ఉత్పత్తులు, ఆలోచనలను ప్రదర్శిస్తాయి. సృజనాత్మకతను పెంచటం, స్టార్టప్ పరిస్థితుల్ని కనెక్ట్ చేయటం అనే ఇతివృత్తంతో జరుగుతున్నా ఈ సదస్సుకు స్టార్టప్ లు, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారులు, ఇతర భాగస్వాములు పాల్గొంటున్నారు.

**(MSL)**

--------------------------

**బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27వ తేదీన జరగనున్న రజతోత్సవ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నారు. భారీ జన సమీకరణ చేయాలని బి ఆర్ ఎస్ అధినేత కె చంద్రశేఖర రావు సూచనల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ జన సమీకరణకు పకడ్బందీగా పనిచేస్తున్నారు. అతిథులను ఆహ్వానించడానికి, ప్రోటోకాల్, నీటి సరఫరా, తదితరాలకు సంబంధించి మొత్తం 50 విభాగాలకు నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశారు.

**(వరంగల్ జిల్లా పి టి సి)**

------------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------

**డెడ్ స్టోరేజీ- సాగర్**

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు అడుగంటాయి. మరో 4అడుగుల నీటిని వినియోగించుకుంటే ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి చేరుకోనుంది.

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 514అడుగులకు చేరింది. నీటి నిల్వ కెపాసిటీ 312అడుగులు కాగా ప్రస్తుతం 139అడుగులుగా ఉంది. హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం అధికారులు ఎస్సెల్బీసీ ద్వారా 1350 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల చస్తున్నారు.

**(పిటిసి, నల్లగొండ)**

------------------------

**ధరత్రి దినోత్సవం సిరిసిల్ల**

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు చెప్పారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి తో మాట్లాడు విచ్చలవిడివిగా రసాయన రువులు వినియోగించరాదని, నేలను కాపాడుకుంటేనే మానవాళికి మనగడ ఉంటుందని చెప్పారు.

**( పిటిసి, రాజన్న సిరిసిల్ల)**

----------------------

**పటాస్ చెరు ఎమ్మెల్యే**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలతో విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని పటాన్ చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈరోజు అమీన్ పుర్ గోషాల పరిధిలోని సర్వే నెంబర్ 993 లో ప్రభుత్వ భూమిని

పరిశీలించారు. ఈ స్థలంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాలయం నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

**(పీటీసీ, సంగారెడ్డి)**

--------------------------

**మంచిర్యాల-మావోయిస్టు  పోలీసుల చేయూత**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని పారుపెల్లి గ్రామంలో మావోయిస్ట్ సెంట్రల్ జోన్ డివిజనల్ కమిటీ సెక్రెటరీ ఆత్రం లచ్చన్న కుటుంబ సభ్యులకు పోలీసులు నిత్యావసర సరుకులు అందజేశారు. అజ్ఞాతం వీడి జనజీవనంలోకి రావాలనిచ లచ్చన్న కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్ తెలిపారు.

**---------- బైట్ సుధాకర్ ---------**

**(  పీటీసీ మంచిర్యాల జిల్లా)**

-------------------

**WEATHER  RAINS**

రాగల రెండు రోజుల్లో  రాష్ట్రంలోని పలు జిల్లాల్లో  వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,

మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు పసుపు హెచ్చరిక జారీ చేసింది.

(**DESK)**

--------------------

**సిద్దిపేట - వర్షం**

సిద్దిపేట జిల్లాలోని పలు మండలాల్లో నిన్న రాత్రి వడగళ్ల వర్షంతో వల్ల వరి ధాన్యం, మామిడికాయలు నేల రాలడంతో పాటు, గాలి దుమారం దాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు పడి పోయాయి. వర్షం కారణంగా పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది.

**(సిద్దిపేట, పీటీసీ)**

-------------------

**వేములవాడ-బండి సంజయ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇందుకోసం ఈ ఏడాది కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో త్వరలోనే సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని చెప్పారు.

**(పి టి సి రాజన్న సిరిసిల్ల)**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

--------------------